


PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:18 ఎడిటర్: రాపోలు లింగస్వామి 18 -09 -2026 శుక్రవారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి మనమందరము కలిసి పని చేయాలి..

**కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఆర్ అండ్ బి సినిమా ఆటోగ్రఫీ శాఖల మంత్రి.**



నల్గొండ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ నల్గొండ జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి నల్గొండ జిల్లా సర్వతో ముఖాభి వృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటో గ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించి ఇచ్చిన తన సందేశంలో తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 అత్యంత కీలకమైన రోజని, 1948 సంవత్సరంలో నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగిందని అన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని ,ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమాజంలోని ప్రతి వర్గానికి పెద్దపీట వేసి వారి అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ కోసం కృషి చేసిన మహానుభావుల గుర్తుగా తెలంగాణ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకోవడం జరిగిందని, కిమ్స్ ఎల్బీనగర్ కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రితో కోరడం జరిగిందని, ఆల్వాల్ టీమ్స్ కు మాజీ ముఖ్యమంత్రి అంజయ్య పేరు ,వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టాలని కోరడం జరిగిందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, కార్మికులు, ఉద్యోగులు, అధికారులు, పారిశ్రామికవేత్తలు ,ప్రజల భాగస్వామ్యంతో సమిష్టి కృషితో రాష్ట్రంలో ఆర్థిక ప్రగతిని సాధిస్తున్నా మని తెలిపారు. రైతులకు అండగా నిలిచి సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్, ఉచిత విద్యుత్తు, రైతు బీమా తో రైతులకు భరోసాకల్పిస్తున్నామని ,జిల్లాలో లక్ష 48,760 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం కొనుగోలు చేయగా 74 కోట్ల 38 లక్షలు రైతులకు చెల్లించామని, వరి సాగులో పంజాబ్ ను అధిగమించి తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచిందని, గత యాసంగిలో 7 లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాలో 1829 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్ల నిరీక్షణ తర్వాత కొత్త గా స్మార్ట్ రేషన్ కార్డులను అందిస్తున్నామని, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు.

నిజాం పాలనలో హైదరాబాద్ కు

## ప్రపంచస్థాయి గుర్తింపు

**: సిఎం రేవంత్ నిజాం పాలనలో హైదరాబాద్ కు ప్రపంచస్థాయి గుర్తింపు**

**: సిఎం రేవంత్**



హైదరాబాద్: నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సెప్టెంబర్ గురువారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రజాపాలన దినోత్సవంలో సిఎం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు నివాళులర్పిస్తున్నారని అన్నారు. తరతరాల అణచివేత, దోపిడీ, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ అని చెప్పారు. "నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు తెలంగాణ పుట్టినిల్లు. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్పటికప్పుడు చైతన్యాన్ని రగిల్చింది. సమ్మక్క-సారలమ్మ పోరాటం నుంచి సాయుధ పోరాటం వరకు.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంవరకు..అన్యాయాన్ని ఎదిరించడం ఈ గడ్డ స్వభావం. సుదీర్ఘ పోరాట చరిత్రలో సెప్టెంబర్ 17కు ప్రత్యేక స్థానముంది. నిజాం పాలనలో హైదరాబాద్ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందింది. అదే సమయంలో గ్రామీణ తెలంగాణలో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరి, అణచివేతలు.. చివరి దశలో రజాకార్ల దౌర్జన్యాలు ప్రజలను కల్లోల పరిచాయి. రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా భూమి, భుక్తికోసం కమ్యూనిస్టులు పోరాడారు. హైదరాబాద్ ప్రజల ఆకాంక్ష మేరకునెహ్రూ,పటేల్‌నాయకత్వంలో సైనిక చర్య చేపట్టారు. ఆపరేషన్ పోలో అనంతరం ఏడో నిజాం భారత ప్రభుత్వానికి లొంగిపోయారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ అధికారికంగా భారత్‌లో అంతర్భాగమైంది. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భమది. ఆనాటితో రాచరికపాలన ముగిసి.. ప్రజాస్వామ్య పాలన మొదలైంది. అందుకే సెప్టెంబర్17ను ప్రజాపాలన దినోత్సవంగా జరుపుకుంటున్నాం. ప్రజా పాలన అంటే ప్రజల మాటకు విలువ ఇవ్వడం. ప్రభుత్వ వనరులను అందరికీ చేరేలా చూడటమే. ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజాపాలన కొనసాగిస్తున్నాం" అని సిఎం రేవంత్ పేర్కొన్నారు. అంతకుముందు, గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద సిఎం రేవంత్ రెడ్డి గారు పుష్పాంజలి ఘటించి అమరవీరులకు నివాళులు అర్పించారు.

## ఒకే ఒక గంట నన్ను హోంమంత్రిని చేయండి..

హైదరాబాద్, సెప్టెంబర్ 17: బీఆర్ఎస్ నేతల తీరు అలీబాబా అరడజను దొంగల్లా ఉందని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎదుర్కొనేందుకు వారి దగ్గర అస్త్రాలు లేవని.. సభకు వస్తే ఎక్కడ తమ బండారం బయటపడుతుందో అనే భయంతోనే వారు రావట్లేదని.. ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ ఆరోపించారు.'మా ముఖ్యమంత్రి పోనీలే అని ఊరుకుంటారు.నాకు ఒక గంట హోంమంత్రి పదవి ఇస్తే తడాఖా చూపిస్తా..గంట సేపట్లోనే అందరినీ లోపల వేయిస్తా.. ఒకే ఒక గంటసేపు హోంమంత్రిగా అవకాశం ఇస్తే చాలు..'అని దయాకర్ పేర్కొన్నారు.ఈ మేరకు బీఆర్ఎస్ నేతలను దయాకర్ తీవ్రంగా విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అంటేనే బూతుల రాష్ట్ర సమితి అని ఎద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం నిజంగా భూస్వామి వర్గానికి చెందినదే అయితే.. హైదరాబాద్‌లో సరైన ఇల్లు ఎందుకు కట్టుకోలేదని ఆయన ప్రశ్నించారు. భూదాన్, అసైన్డ్, దేవాలయ భూములను కల్వకుంట్ల కుటుంబం వారు అడ్డంగా దోచుకున్నారని ఆరోపించారు. కవిత అడుగుతున్న ప్రశ్నలకు హరీశ్ రావు, కేటీఆర్ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

## 385 ఎకరాల ప్రభుత్వ భూమిపై అధికారుల ఆరా..

సిద్దిపేట:సిద్దిపేట జిల్లా మ ర్కు క్ మండలం ఎర్రవల్లి,వెం కటా




పూర్ పరిధిలోని భూముల వ్యవ హారం మరోసారి తెరపైకి వచ్చి ంది.ఎర్రవల్లి ఫామ్‌హౌస్ భూ ములపై రెవెన్యూ శాఖ ప్రత్యేక దృష్టి సారించింది.ఇందులో భా గంగా మర్కుక్ తహసీల్దార్ కా ర్యాలయంలో రెవెన్యూ అధికారు లు ముమ్మరంగా దస్త్రాల తనిఖీ లు చేపట్టారు.ఇం దుకోసం జిల్లా కలెక్టరేట్ నుంచి ఏడీ సుదర్శన్, ఆర్డీఓచంద్రకళ తహసీల్దార్ కా ర్యాలయానికి చేరు కుని రికార్డు లను క్షుణ్ణంగా పరిశీ లిస్తున్నా రు.ఎర్రవల్లి, వెంకటాపూర్ గ్రా మాలకు సంబం ధించిన సర్వే నంబర్లను ఆరాతీసి.అక్కడి ప్రభు త్వ,పట్టా భూముల పూర్తి వివ రాలను సేకరి స్తున్నారు. ము ఖ్యంగా సుమారు 385 ఎక రా ల ప్రభుత్వ భూమికి సంబం ధి చినఅంశంపైఅధికారులుతీ వ్ర ంగాఆరాతీస్తున్నట్లు తెలుస్తోంది.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి..

సూర్యాపేట : సెప్టెంబర్ 17..సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లోని



మీటింగ్ హాల్‌లో నిర్వహించిన విశ్వకర్మ జయంతి వేడుకల్లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి.తో కలిసి పాల్గొన్న ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్ గారు, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య విశ్వకర్మ సమాజానికి చెందిన కళాకారులు, చేతివృత్తిదారుల సేవలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేసుకున్నారు.సమాజ నిర్మాణంలో శ్రమజీవుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. కష్టాన్ని నమ్ముకుని జీవించే చేతివృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రమ, నైపుణ్యం, సృజనాత్మకతకు గౌరవం చాటారు.

### జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ//నడిగూడెం: ఈనెల 19న కోదాడ శనివారం కోదాడ లోని సిసి రెడ్డి స్కూల్ నందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని మండలం లో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ముదిరెడ్డి నలిని రెడ్డి యువకులను కోరారు. గురువారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ సుదీర్ ఆధ్వర్యంలో జాబ్ మేళా ప్రచార వాహనం మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పర్యటిస్తున్న వాహనంతో రామచంద్రపురం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ నిరుద్యోగ సమస్య పరిష్కారానికై మంత్రి ఎమ్మెల్యే సహకారంతో సుమారు 300 కంపెనీలతో జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని నిరుద్యోగులు అర్హతను బట్టి ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీలో ఎస్‌బీఐ డేటా సెంటర్ ఏర్పాటు..

హైదరాబాద్: తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న నగరం ఫ్యూచర్ సిటీ. ఈ సిటీలో దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా చేరింది. ఫ్యూచర్ సిటీలో తన సొంత మెగా డేటా సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు ఎస్‌బీఐ సిద్ధమైంది.అందుకోసం రంగారెడ్డి జిల్లాలోని మీర్‌ఖాన్‌పేట పరిధిలో 10 ఎకరాల స్థలాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ కేటాయించింది.తొలుత ఈ డేటా సెంటర్‌కు 8 ఎకరాల వరకు ఇవ్వాలని రేవంత్ ప్రభుత్వం భావించింది. కానీ




ఎస్‌బీఐ అభ్యర్థన మేరకు 10 ఎకరాల భూమిని కేటాయించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించింది. మీర్‌ఖాన్‌పేట ప్రస్తుతం అంతర్జాతీయ టెక్నాలజీ దిగ్గజాలకు హబ్‌గా మారుతోంది. అయితే అమెజాన్ సంస్థ కూడా ఇదే ప్రాంతంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది జులైలో ఈ సంస్థ ఏర్పాటుకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పూజ చేసిన విషయం విదితమే.

## తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్ల జాబితా ప్రక్రియ షెడ్యూల్ విడుదల




నల్గొండ : 2027 మార్చిలో మహబూబ్‌నగర్- రంగారెడ్డి -హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు ఖాళీలు ఏర్పడనున్న నేపథ్యంలో కొత్తగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 28న ఓటర్ల జాబితా ప్రక్రియపై ప్రజా నోటీసు, అక్టోబర్ 15న పత్రికల్లో తొలి పునఃప్రచురణ, అక్టోబర్ 25న రెండో పునఃప్రచురణ, నవంబర్ 6 న ఫారం-18 దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని వెల్లడించింది. నవంబర్ 20న ముసాయిదా ఓటర్ల జాబితా ముద్రణ పూర్తి, నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణ, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ , డిసెంబర్ 25న క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం పూర్తి, **డిసెంబర్ 30 తుది ఓటర్ల జాబితా ప్రచురిస్తామని స్పష్టం చేసింది.**

ప్రస్తుత ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు కూడా కొత్తగా మార్చిన ఫారం-18లో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుతో పాటు అవసరమైన ధ్రువపత్రాలు, సర్టిఫికెట్ల ధృవీకరించిన కాపీలను సమర్పించాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

# సంపాదకీయం

## సంగీత సామ్రాజ్ఞి

పాఠశాలఆవరణలో తోటి పిల్లలతో ఓపదేళ్ళ అమ్మాయి ఆడుకుంటోంది. ఎవరో వచ్చి బట్టలకు చేతులకు అంటుకున్న దుమ్ము దులిపి తీసుకువెళ్ళి వేదిక మీద వీణావాదన చేస్తున్న తల్లి పక్కన కూర్చోబెట్టారు.ఆ పాపను దగ్గరగా తీసుకున్న తల్లి పాడమని చెప్పింది.ఏవో రెండు పాటలు రాగరంజితంగా పాడిందా చిన్నారి. పసివయసులోనే పాప ప్రావీణ్యతకు అక్కడున్నవారంతా సంభ్రమాశ్చర్యాలతో అభినందించారు. అయిదు దశాబ్దాల తర్వాత? ఒక అంతర్జాతీయసంగీత వేదిక ఎందరో విశ్వఖ్యాతి గాంచిన సంగీతజ్ఞులతో నిండి ఉంది.ఆ వేదికపై అప్పుడే 'ఆమె' కచేరీ ముగిసింది. తన్మయభావనతో అందరికళ్ళలోనూ ఓ స్వచ్ఛమైన ఆధ్యాత్మిక వెలుగు కనబడుతోంది.ఆమె తర్వాత సుప్రసిద్ధ సంగీతకారుడు జుబిన్ మెహతా కచేరీ చేయాలి.ఆయన కనీసం 150 వాయిద్యాలతో వేదికను అలంకరించి కచేరీ చేస్తారు. కానీ ఆరోజు ఆయన వేదికను ఎక్కడానికి సంకోచించారు. ఒకేఒక్క స్వరంతో వేలమంది సంగీతాభిమానులను పారవశ్యంలో తేలియాడించిన ఆమె ప్రతిభ ముందు తన వందలాదివాద్యసమ్మేళనం ఏపాటిదిగా నిలుస్తుందని ఆయన సందేహం.వేదిక దిగుతున్నఆమె ముందు జుబిన్ మెహతా భక్తివినయాలతో నిలిచి చేతులు జోడించితర్వాత వేదిక నెక్కారు.ఆ పదేళ్ల అమ్మాయి,ఆమె ఇద్దరూ ఒకరే:అనితర సాధ్య గాత్ర సంగీత సామ్రాజ్ఞి ఎమ్మెస్ సుబ్బుల క్ష్మి.1916 సెప్టెంబర్ 16న మధురైలో జన్మించిన ఆమె కళావంతుల వర్గానికి చెందినవారు. అసలు పేరు కుంజమ్మ. అమ్మమ్మ అక్కమ్మాల్ వయోలిన్ వాదకురాలు. తల్లి షణ్ముఖ వడువు వీణావాదన. తరచూ ఇంట్లో జరిగే సంగీత చర్చలు ఆమెను కళా ప్రపంచంలోకి తీసుకువచ్చాయి. ఉత్తర భారతదేశంలో వీరిని 'బాయీస్' అని పిలిచేవారు. 20వ శతాబ్దపు తొలి దశాబ్దాలలో ఉత్తర భారత సంగీత వేదికలను కేసర్ బాయి, మొగుబాయి, రసూలన్ బాయి, హీరాబాయిలు ఎలా ఏలారో దక్షిణానకూడా అదే రీతిలోదేవదాసీ వర్గానికి చెందిన బెంగుళూరు నాగరత్నమ్మ,మద్రాస్ లలితాంగి,కంచి జయమ్మాళ్, కోయంబత్తూర్ తాయి,సేలం గోదావరి వంటివారు కళారంగాలను ఏలారు. ఈ పరంపరలో కె.బి.సుందరాంబాళ్,ఎస్.డి.సుబ్బులక్ష్మి, ఎం.ఎస్. సుబ్బులక్ష్మి, ఎం.ఎల్. వసంతకుమారి వంటివారు దక్షిణ భారత శాస్త్రీయ సంగీతాన్ని ముందుకు నడిపించారు. 'బెనారస్ బాయ్స్'లాగేఅపారమైన ప్రతిభ,ఆత్మవిశ్వాసం కలిగిన ఈ గాయనులు అప్పటివరకు పురుషాధిక్యంగా ఉన్న సంగీత కచేరీలను ఏలి స్వతంత్ర భారతదేశపు సంగీత కచేరీ విధానాన్ని పునర్నిర్వచించారు. దేవదాసీల కళాత్మక పరంపర, లౌకిక ?దైవిక 'ప్రేమ' అనే అంశమూ ఎమ్మెస్ గాత్రంలో ముడివడి వారి సౌందర్య శక్తికి మూలంగా నిలిచింది. దీనికి తోడు శ్రుతిని పట్టుకోవడంలో జన్మతః వచ్చిన నైపుణ్యం,లయపై పట్టుతో శబ్దాలలోని కఠినత్వాన్ని సున్నితంగా మార్చే సామర్థ్యం వారి ప్రత్యేకతలు.1940లో స్వాతంత్ర్య సమరయోధుడు, టి. సదాశివంతో వివాహం ఎం.ఎస్ జీవితంలో ఒక మహత్తరమైన మలుపు.అది దక్షిణ భారత సంగీతాన్ని నడిపించింది.కస్తూర్బా మెమోరియల్ ట్రస్ట్ కోసం ఎం.ఎస్. ఉత్తర భారతదేశమంతటా విరాళాల సేకరణకు కచేరీలు చేయడం వల్ల గాంధీ,నెహ్రూ,సరోజినీ నాయుడు,రాజేంద్ర ప్రసాద్, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి నాయకులు ఆదరించారు. ఫలితంగా ఎం.ఎస్. ఉత్తర భారత శ్రోతలకు,కేంద్ర రాజకీయ వర్గాలకు పరిచయమైంది. సిద్ధేశ్వరిదేవి వద్ద ఎమ్మెస్ టుమ్రీలు, ఖయాల్స్ నేర్చుకోగా, గురువు శెమంగుడి శ్రీనివాస అయ్యర్ ఆమె ప్రతిభకు మరింత పదును పెట్టాడు. పాపనాశం శివన్, ముసిరి సుబ్రమణ్య అయ్యర్, జి.ఎన్. బాలసుబ్రమణ్యం వంటి ప్రముఖుల వద్ద కూడా ఆమె సంగీతం అభ్యసించింది.'సేవాసదనం', 'సావిత్రి', 'శాకుంతలై' వంటి తమిళ చిత్రాల తర్వాత? సి. రాజాజీ, 'కల్కి' కృష్ణమూర్తి, సదాశివంల త్రయం ఎం.ఎస్‌ను జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని, అందుకు గాను 16వ శతాబ్దపు భక్తి కవయిత్రి 'మీరా' జీవితంపై సినిమా తీశారు.1945లో వచ్చి విశేష ఆదరణపొందిన ఈ సంగీత చిత్రాన్ని 1947లో హిందీలో పునర్నిర్మించారు. 'మీరా' చిత్రం రాత్రికి రాత్రే ఎం.ఎస్.ను దేశమంతటా పరిచయం చేసింది. ఒక రకంగా చెప్పాలంటే టి. సదాశివం ఒక అసాధ్యాన్ని సుసాధ్యం చేశాడు.దేవదాసి నేపథ్యంఉన్న ఎం.ఎస్‌ను సంప్రదాయ 'అయ్యర్' ఇల్లాలిగాను, శృంగార భావంతో సంగీతం నేర్చుకున్న కళాకారిణిని భక్తిభావానికి ప్రతీకగాను, ఒక తమిళ అమ్మాయిని జాతీయ ఐకాన్‌గాను క్రమపద్ధతిలో తీర్చిదిద్దాడు. ఆమెను 20వ శతాబ్దపు భక్తి ప్రవక్తగా కొనియాడినా, స్త్రీ స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీకగా నిలిచిన కళాకారిణిగానూ గుర్తించాల్సిన అవసరం ఉంది.గాంధీజీకిఎమ్మెస్ గానం చాలా ఇష్టం.గాంధీజీ హత్యకు కొన్ని నెలల ముందు ఆయన నుంచి సదాశివంకి ఒక కబురు వచ్చింది? ఎమ్మెస్ నోట 'హరితుమ్ హరో' పాటను వినాలని ఉందని. ఆ పాట ఆమెకురాదని తిరుగు సమాచారం పంపగా,గాంధీజీ "ఈ పాట ఎమ్మెస్ నోట మాటల్లో చదివినా చాలు ఆమె పాడాలని" మళ్ళీ కబురు పంపారు. ఆయన కోరిక మేరకు ప్రత్యేకంగా పాడి చేసిన రికార్డును పంపారు. సరిగ్గా ఆ రోజు అక్టోబర్ 2. అలా ఆ పాట గాంధీకి జన్మదిన కానుకైంది. ఆ తరువాత 1948 జనవరిలో మహాత్ముని మరణ వార్తను ప్రసారం చేసిన ఆకాశవాణి వారు వెంటనే ఆయన కోసం ఎమ్మెస్ గానం చేసిన 'హరితుమ్ హరో'ప్రసారం చేసారు.ఇది విన్న సుబ్బులక్ష్మి స్పృహతప్పి పడిపోయింది. ఏడు దశాబ్దాల కాలంలో ఎమ్మెస్ చేసిన కచేరీల సంఖ్య రెండువేల పైచిలుకే.వాటిలో స్వలాభంకోసం చేసినవి పాతికశాతమే. మిగతా కచేరీలన్నీ ప్రజాసంక్షేమం కోసం సేకరించే నిధుల కోసం చేసినవే.

# వీర తెలంగాణ సాయుధ పోరాట యోధులకు ఘన నివాళి

**త్యాగాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమాలు కొనసాగించాలి**

**సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి**

నాంపల్లి, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 17:వీర తెలంగాణ రైతాంగ



సాయుధ పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవాలని సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గురువారం నాంపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ 1946లో ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటం నిజాం నిరంకుశ పాలన, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, అక్రమ పన్నులు, కౌలు రైతులపై దోపిడీకి వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటంగా చరిత్రలో నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దొరలు, దేశ్‌ముఖ్‌లు, జమీందారీ శక్తుల దోపిడీకి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేద ప్రజలు సంఘటితమై ఉద్యమించారని తెలిపారు.దొడ్డి కొమురయ్య అమరత్వంతో 1946 జూలై 4న తెలంగాణ సాయుధ పోరాటం కీలక మలుపు తిరిగిందని పేర్కొన్నారు. పోరాట కాలంలో భూసంబంధమైన మార్పులు చోటుచేసుకున్నాయని, సుమారు 10 లక్షల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని, వేలాది గ్రామాలు విముక్తి పొందాయని తెలిపారు. ఈ పోరాటంలో సుమారు నాలుగు వేల మంది ప్రాణత్యాగం చేశారని అన్నారు.గ్రామగ్రామాన సంఘాలు ఏర్పడి వెట్టిచాకిరీ నిర్మూలన, కౌలు రైతుల హక్కులు, భూమి పంపిణీ వంటి డిమాండ్లతో ఉద్యమాన్ని విస్తరించారని చెప్పారు. మహిళలు కూడా సాయుధ దళాలు, సాంస్కృతిక బృందాలు, వైద్య సేవల్లో పాల్గొని కీలక పాత్ర పోషించారని తెలిపారు.చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఈ సందర్భంగా చంద్రమౌళి గుర్తుచేశారు. చిన్న వృత్తిదారుల కుటుంబంలో జన్మించిన ఐలమ్మ తన భూమిని దోచుకోవాలనుకున్న భూస్వామ్య శక్తులకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారని, ఆమె పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటం కేవలం ఆయుధాలతో సాగిన పోరాటం కాదని, భూమి, భుక్తి, విముక్తి కోసం సామాన్య ప్రజలు సాగించిన విస్తృత ప్రజా ఉద్యమమని చంద్రమౌళి అన్నారు. వెట్టిచాకిరీ నిర్మూలన, కౌలు రైతులపై బహిష్కరణలను అడ్డుకోవడం, కూలీల వేతనాల పెంపు తదితర ప్రజా డిమాండ్లు ఈ పోరాటంలో ముందుకు వచ్చాయని తెలిపారు.నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాటంలో అనేక మంది ప్రాణత్యాగాలు చేశారని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానంలో నిజాం పాలనకు ముగింపు పలికిందన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య, మల్లు స్వరాజ్యం, భీమిరెడ్డి నరసింహారెడ్డి, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ తదితర పోరాట యోధుల చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, సురేష్, శ్రీనివాస్, మల్లయ్య, చంద్రశేఖర్, సైదులు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తెమెట్టెలు స్వర్ణకారులే విక్రయించే ఫైల్ పైనే మొదటి సంతకం

**విశ్వకర్మల జీవితాల్లో మార్పులు తెస్తాం**

**విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 17:తెలంగాణ రక్షణ సేన పార్టీని ప్రజలు ఆదరిస్తే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే విశ్వకర్మల జీవితాల్లో వెలుగులు నింపే నిర్ణయాలు తీసుకుంటామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. పుస్తెలు, మెట్టెలు స్వర్ణకారులు మాత్రమే తయారు చేసి అమ్మే ఫైల్ పై మొదటి సంతకం చేస్తానని హామీ ఇచ్చారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించిన విశ్వకర్మ జయంతిలో పాల్గొని మాట్లాడారు. విశ్వకర్మల్లోని ఐదు దాయిలైన మను, మయ, త్వష్ట, విశ్వజ్ఞ, శిల్పిల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరముందని అన్నారు. విశ్వకర్మల్లోని ఐదు దాయిల పరిస్థితి మారాల్సిన అవసరముందని చెప్పారు. ఆ వృత్తుల్లో ఉండే కష్టాన్ని దగ్గరుండి చూశానని.. ఎన్నోసార్లు చట్ట సభల్లో ఈ అంశాలపై మాట్లాడానని గుర్తు చేశారు. కమర్షియల్ గోల్డ్ షాప్ లు వచ్చిన తర్వాత స్వర్ణకారుల జీవితాలు ఆగమయ్యాయని సైనేడ్ తిని సూసైడ్ చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్రంగులకు ఇన్సూరెన్స్, శిల్పులకు దేవాలయాల కమిటీల్లో స్థానం కల్పించాల్సిన అవరముందని అన్నారు. విశ్వకర్మలకు భూములు ఉండవని భూములు లేని వర్గాలకు భూమి పంపిణీ చేయాలన్న మంచి ఉద్దేశంతో భూలక్ష్మీ పథకాన్ని రూపొందించామని అన్నారు. భూలక్ష్మీ పథకానికి స్ఫూర్తి మారోజు వీరన్న, ప్రొఫెసర్ జయశంకర్ సార్,



శ్రీకాంతా చారిలేనని చెప్పారు. జయశంకర్ సార్ తనకు తండ్రి తర్వాత తండ్రి లాంటి వారని ఆయన ఫోటో లేకుండా తమ పార్టీ కార్యక్రమం ఏదీ జరగదని చెప్పారు. విశ్వకర్మల కష్టం తెలిసిన బిడ్డనని తన పార్టీకి ఆశీర్వాదం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వాలు పట్టించుకోక పోయినా సరే 40 ఏళ్లుగా విశ్వకర్మ జయంతిని ఘనంగా కుల పెద్దలు నిర్వహిస్తుండడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.

# మోదీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం

**హయత్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులు, రోగులకు పండ్ల పంపిణీ**

హయత్‌నగర్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 17:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని హయత్‌నగర్ ప్రభుత్వ



ఆసుపత్రిలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో పాటు గర్భిణులకు పండ్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. పేదలు, అవసరమైన వారికి సహాయం అందించేందుకు ప్రజా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, హయత్‌నగర్, హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింహా, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, నాయకులు జంగా రెడ్డి, అరుణ్, బీజేవైఎం నాయకులు ఎర్ర ప్రేమ్, అభిలాష్, హ్రీరితిక్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు

గట్టు, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 17:గట్టు మండల కేంద్రంలోని కాళికాదేవి ఆలయం వద్ద గురువారం శ్రీశ్రీశ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కాళికాదేవి ఆలయం నుంచి గట్టు బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ చేపట్టారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా పలువురు నాయకులు, సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ విశ్వకర్మ సమాజం ఐక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కె. వీరేష్ తప్పెట్ల మొర్సు, ప్రధాన కార్యదర్శి భీమేష్ మిట్టదొడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఉరుకుందు చింతలకుంట వెంకటేష్, మోనయ్య, సురేష్, ధనంజయ, నాగేష్, హనుమేష్, అశోక్, మోనేష్, నర్సింహులు, ప్రవీణ్, భీమేష్, వీరేష్ ఆచారి, సీతారామయ్య, బసవరాజు, మీడియా ఇన్‌చార్జి మోహన్ తదితరులు పాల్గొన్నారు. జయంతి వేడుకలు, బైక్ ర్యాలీ ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# విశ్వకర్మ జయంతి వేడుకల్లో జక్కిడి రఘువీర్ రెడ్డి

**యజ్ఞ మహోత్సవ ఊరేగింపులో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు**

ఎల్.బి.నగర్, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 17:విశ్వసృష్టికర్త శ్రీమద్విరాట్ విశ్వకర్మ భగవానుడి జయంతి సందర్భంగా ఎల్.బి.నగర్ నియోజకవర్గం మన్సూరాబాద్‌లో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జక్కిడి రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.మన్సూరాబాద్ స్వర్ణకార ఐక్య వేదిక ఆధ్వర్యంలో శ్రీకాంత్‌చారి విగ్రహం చౌరస్తా వద్ద నిర్వహించిన యజ్ఞ మహోత్సవ ఊరేగింపులో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ



భగవానుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం వినాయక నవరాత్రుల సందర్భంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో శ్రీమతి నిర్మల గోవర్ధన్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యత, సోదరభావాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. ప్రజల శ్రేయస్సు కోసం సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

## జీనుగురాల గ్రామంలో మోదీ జన్మదిన వేడుకలు

**విద్యార్థులకు భగవద్గీత పుస్తకాల పంపిణీ**

దేవరకద్ర, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 17:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని దేవరకద్ర మండలం జీనుగురాల గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, సంస్కృతి పట్ల అవగాహన పెంపొందించడంలో భగవద్గీతలోని బోధనలు ఉపయోగపడతాయని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను అందజేసినట్లు చెప్పారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉ



ందన్నారు. మోదీకి ఆయురారోగ్యాలు, సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, బీజేపీ కార్యకర్తలు విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ క్రీడా మైదానం పార్కును కాపాడాలి

**40 ఏళ్లుగా ప్రజలకు ఉపయోగపడుతున్న స్థలాన్ని కబ్జాల నుంచి రక్షించాలి**
**జీహెచ్ఎంసీ కమిషనర్‌కు సీపీఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ వినతి**

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 17:యాకుత్‌పురా నియోజకవర్గం పరిధిలోని సంతోష్‌నగర్ డివిజన్ హెచ్ఐజీ క్వార్టర్స్‌లో గత 40 ఏళ్లుగా కాలనీవాసులు, చిన్నారులు, యువత క్రీడా అవసరాలకు వినియోగిస్తున్న ప్రభుత్వ క్రీడా మైదానం, పార్కు స్థలాన్ని కబ్జాల నుంచి రక్షించాలని సీపీఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ కోరింది. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఉదయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.డి. అబ్బాస్ మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ప్రజా అవసరాలకు వినియోగంలో ఉన్న ప్రభుత్వ క్రీడా మైదానాన్ని కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ మైదానంలో క్రికెట్, కబడ్డీ, కుస్తీ తదితర క్రీడలు నిర్వహించుకుంటూ స్థానిక ప్రజలు, యువతకు ఉపయోగకరంగా కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ స్థలాన్ని రక్షించేందుకు గతంలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మైదానం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అయితే ఇటీవల ఫెన్సింగ్‌లో కొంత భాగాన్ని తొలగించడంతో పాటు, స్థలాన్ని ఆక్రమించి ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఈ విషయాన్ని సంబంధిత జీహెచ్ఎంసీ, చార్మినార్ జోన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని అబ్బాస్ పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో స్థలాన్ని పరిశీలించి, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి రక్షించాలని కోరారు.



మైదానం, పార్కును ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓల్డ్‌సిటీ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాల ఆక్రమణలకు తావులేకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే స్థానిక ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.విట్టల్, శ్రవణ్, నాగేశ్వర్, మీనా, జోన్ కార్యదర్శి ఎం.బాలు, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ లతీఫ్, సత్తార్, కిషన్, కృష్ణ, భజరంగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలి

**– ఈసిఐఎల్ సంస్థ సిఎస్ఆర్ ద్వారా రూ.67.41 లక్షల విలువైన వైద్య పరికరాల అందజేత**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్య మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ హైదరాబాద్ సంస్థ తన కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా రూ.67.41 లక్షల విలువైన ఆధునిక వైద్య ఆసుపత్రి పరిశుభ్రత పరికరాలను ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి అందజేసింది. గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ సమక్షంలో ఈసిఐఎల్ అధికారులు ఈ పరికరాలను ఆసుపత్రి అధికారులకు అందజేశారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా అందజేసిన పరికరాల్లో ఐసీయూ సేవల కోసం 3-ఫంక్షన్ రిమోట్ ఆపరేటెడ్ ఫౌలర్ కాట్స్, నేత్ర వైద్య సేవల కోసం ఆప్తాల్మిక్ ఆపరేటింగ్ మైక్రోస్కోప్, ఫుట్ అడ్జస్ట్మెంట్ సదుపాయంతో కూడిన ఆప్తాల్మిక్ ఎలక్ట్రిక్ ఆపరేషన్ టేబుల్, ఆర్థోపెడిక్ డ్రిల్ యూనిట్ విత్ యాక్సెసరీస్, వాక్యూమ్ అసిస్టెడ్ క్లోజర్ మెషిన్ ఉన్నాయి. అదేవిధంగా ఆసుపత్రి పరిశుభ్రతను మెరుగుపరిచేందుకు స్క్రబ్బింగ్ మెషిన్, కాంపాక్ట్ వాక్-బిహైండ్ స్వీపర్, హై-ప్రెజర్ వాషర్ వంటి పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ సిఎస్ ఆర్ సంస్థల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రులకు అందుతున్న వైద్య పరికరాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అందుబాటులోకి వచ్చిన ఆధునిక పరికరాలతో ఐసీయూ నేత్ర ఆర్థోపెడిక్ తదితర వైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. రోగులకు సకాలంలో అవసరమైన వైద్యం అందేలా వైద్యులు నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అంకిత్ ఆసుపత్రి క్యాజువాలిటీ విభాగాన్ని సందర్శించి అక్కడి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యం కోసం వేచి ఉన్న ఓ రోగిని గమనించిన కలెక్టర్ ఎందుకు వేచి ఉన్నారు.. సమస్య ఏమిటని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఓపీ సమయం ముగిసిన అనంతరం ఆసుపత్రికి వచ్చినందున వేచి ఉన్నట్లు రోగి తెలిపాడు. వెంటనే స్పందించిన కలెక్టర్ ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన





అత్యవసర వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్య సిబ్బందిని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రికి వచ్చే రోగులకు తక్షణ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సేవల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అదేవిధంగా ఆసుపత్రి పరిశుభ్రతకు అందజేసిన పరికరాలను సమర్థవంతంగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి ప్రాంగణం వార్డులు వైద్య విభాగాలు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని రోగులకు పరిశుభ్రమైన సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈసిఐఎల్ సంస్థ తరఫున డైరెక్టర్ (పర్సనల్) కన్నెన్ వి.ఎ.ఎస్, సీఎంఓ అండ్ ఇన్‌చార్జి(సి ఎస్ ఆర్) డాక్టర్ పి.వేణుబాబు, డిప్యూటీ మేనేజర్(హెచ్ ఆర్) సి ఎస్ ఆర్ సునీల్ కుమార్‌డిప్యూటీ మేనేజర్(సివిల్)అనిల్ కుమార్, పూర్ణచందర్, సాంబమూర్తి, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ రాధామోహన్, ఆసుపత్రి సీనియర్ అధికారులు వైద్యులు నర్సింగ్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో భద్రాద్రి అభివృద్ధికి కృషి

**– ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట**
**– విద్య వైద్యం మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత**
**– రహదారి రైల్వే విమాన రవాణా సౌకర్యాల విస్తరణకు చర్యలు**
**– రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):అన్ని రంగాల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధికి కృషి చేయడంతో పాటుగా ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తూ విద్య వైద్యం మౌలిక వసతుల



కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని దీనికి తోడు రహదారి రైల్వే విమాన రవాణా సౌకర్యాల విస్తరణకు చర్యలు తీసుకుంటున్నట్లుగా రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన వేడుకల్లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి తుమ్మల జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సెప్టెంబర్ 17వ తేదీ తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రాధాన్యత కలిగిన రోజన్నారు. హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకు సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం విద్య వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. యువతకు నాణ్యమైన విద్య మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా విద్యా సంస్థలు మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సాగునీరు విద్యుత్ మార్కెటింగ్ రవాణా సౌకర్యాలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విస్తృతమైన సహజ వనరులు అటవీ సంపద గిరిజన సంస్కృతి బొగ్గు నిక్షేపాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సింగరేణి సంస్థ ద్వారా బొగ్గు ఉత్పత్తి పాల్వంచ థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిలో జిల్లా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జిల్లాలో మెడికల్ కాలేజీ ఇంజనీరింగ్ కాలేజీతో పాటు ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో విద్యా వైద్య రంగాల్లో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి రహదారి రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. పాండురంగాపురం నుంచి మాల్కంగిరి వైపు రైల్వే మార్గం అభివృద్ధి ద్వారా భద్రాచలానికి రైల్వే కనెక్టివిటీ కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అమరావతి?జగదల్‌పూర్ జాతీయ రహదారిని కొత్తగూడెం భద్రాచలం మీదుగా నాలుగు లేన్లుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కొత్తగూడెం ఇల్లెందు హైదరాబాద్ మార్గాన్ని మరింత సులభతరం చేయడంతో పాటు జిల్లాలోని ఇతర ప్రధాన రహదారులను అభివృద్ధి చేసేందుకు కూడా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. విమానాశ్రయానికి ప్రయత్నాలు..భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. రహదారి రైల్వే రవాణాతో పాటు గోదావరి నదీ మార్గం ద్వారా రవాణా అవకాశాలను అభివృద్ధి చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పర్యాటకులు సులభంగా చేరుకునేలా రవాణా సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా జిల్లాలో పర్యాటక రంగానికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను విద్య వైద్యం వ్యవసాయం పరిశ్రమలు రవాణా పర్యాటకం మౌలిక వసతులు తదితర అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే



ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎం.విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**జాతీయ జెండా ఎగురవేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు**
**మంత్రి వెంట హాజరైన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి**
**సాయుధ పోరాట యోధుల త్యాగాలకు ఘన నివాళి**

రంగారెడ్డి జిల్లా, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 17:సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, ఐటీ?పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో పాటు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. రంగారెడ్డి జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో సి. నారాయణరెడ్డి ప్రస్తుతం జిల్లా కలెక్టర్‌గా నమోదై ఉన్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో అంతర్భాగమైన చారిత్రక సందర్భాన్ని స్మరించుకున్నారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సాగించిన పోరాటంలో కీలక పాత్ర పోషించిన యోధుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛ, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం వంటి అంశాల ప్రాధాన్యతను ఈ సందర్భంగా





వక్తలు వివరించారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరాన్ని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తూ, తెలంగాణ ప్రజల హక్కులు, స్వేచ్ఛ కోసం పోరాడిన యోధులకు నివాళులు అర్పించింది. అనంతరం సాయుధ పోరాటంలో పాల్గొన్న పలువురు అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయడంతో పాటు ప్రజాస్వామ్య స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు పేర్కొన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యువతను మోసం చేశారు

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 17:కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యువతను మోసం చేశారని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి విమర్శించారు.నరేంద్ర మోదీ యువతను మోసం చేసినందుకు నిరసనగా నేడు ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు జాతీయ యువజన కాంగ్రెస్ "మేరీ డిగ్రీ కా క్యా?" అనే నినాదంతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.ఈ ప్రచార కార్యక్రమాన్ని జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ గారు ఈనెల 16 న మధ్యప్రదేశ్ లో ప్రారంభించడం జరిగిందని అన్నారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా గాంధీభవన్‌లో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జ్ సయ్యద్ ఖాలీద్ అహ్మద్ తో కలిసి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జక్కిడి శివచరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ.. 12 ఏళ్ల క్రితం బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ఆచరణకు సాధ్యం కాని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయ్యారని అన్నారు.యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి, కనీసం వాటిని పట్టించుకోకుండా యువతను మోసం చేశారన్నారు. దేశంలో నేడు 50 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ ఇప్పటికీ ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడం బాధాకరమని అన్నారు.నరేంద్ర మోదీ ప్రతి సందర్భంలో పదేపదే "అచ్చేదిన్" అని ప్రస్తావిస్తున్నారని, కానీ మోదీ పాలనలో అచ్చేదిన్ రాలేదని, ప్రజలకు "సచ్చేదిన్" వచ్చాయని విమర్శించారు.జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మేరీ డిగ్రీ కా క్యా?" అనే కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా విస్తృతంగా నిర్వహించి, యువతకు 50 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఒత్తిడి తీసుకొస్తామని పేర్కొన్నారు.అదేవిధంగా, బీజేపీకి చెందిన కేంద్ర మంత్రులు, ఎంపీలు సైతం దేశంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.తక్షణమే కేంద్రప్రభుత్వం స్పందించి కేంద్రంలో ఖాళీగా ఉన్న 50లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను సంవత్సరంలోపు దశలవారీగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నరేంద్ర మోదీ వచ్చే పుట్టినరోజు నాడు జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రధాని మోదీ నివాసాన్ని మరియు రాష్ట్రంలో కేంద్ర మంత్రులు, బీజేపీ ఎంపీల నివాసాలను ముట్టడిస్తామని జక్కిడి శివచరణ్ రెడ్డి హెచ్చరించారు.



# పుట్టపాక లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి**
**ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జ్యోతి ప్రభంజనం సెప్టెంబర్ 17 :సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని పుట్టపాక గ్రామంలో ఆసరా ఫౌండేషన్ మరియు నాప ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభింన ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్లా శివశంకర్ మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి సాధించి ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు శిక్షణ పొందిన మహిళలకు నైపుణ్యాభివృద్ధితో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యక్రమాన్ని రూపొందించామని కుట్టుపని, వస్త్ర తయారీ తదితర రంగాల్లో మహిళలకు అవసరమైన శిక్షణను అందిస్తూ, శిక్షణ అనంతరం వారి శిక్షణ సర్టిఫికెట్లను కుట్టు మిషన్లను ఉచితంగా అందించి వారి నైపుణ్యానికి అనుగుణంగా పని కల్పించే దిశగా ఆసరా ఫౌండేషన్ చర్యలు చేపడుతోందని మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమం లో సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ కోలను సుజాత గోవర్ధన్ చేనేత సహకార సంఘ అధ్యక్షురాలు ,చిలువేరు సునీత అఖిల భారత పద్మశాలి మహిళా విభాగం జనరల్ సెక్రటరీ, చిలువేరు పురుషోత్తం అఖిల భారత పద్మశాలి సెక్రటరీ గజం గురునాథం కోలను గోవర్ధన్ సహకార సంఘ సభ్యులు మరియు సహకార సంఘ కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.



# సంస్థాన్ లో ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**--జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 17 :సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవానికి చారిత్రక ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. తెలంగాణ స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శి నవీన్ కుమార్, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, బల్గూరి శివ పట్నం బాలకృష్ణ, నేనావాత్ రఘునాయక్, సింగం బిక్షపతి, కట్ల వనజ భాస్కరాచారి, నీళ్ల అనిత శంకర్, సింగపంగా ప్రశాంతి రమేష్, మహమ్మద్ అలీమా యూసుఫ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బద్దుల మురళి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్, యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలువేరు పాల అంజయ్య, ఉప్పల రాజయ్య, కారోబార్ పున్నం యాదగిరి, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గునిగంటి రాజు గౌడ్, ప్రభాత సూర్య రిపోర్టర్ సంగిశెట్టి ధనుంజయ నిజం రిపోర్టర్ సింగం కృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది ముత్యాల చంద్రకాంత్, వడ్డేపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# చార్మినార్ జోన్‌లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జోనల్ కమిషనర్ కన్నం సత్యనారాయణ**
**ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలుచాంద్రాయణ**

గుట్ట,జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 17:తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ చార్మినార్ జోన్ పరిధిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం చాంద్రాయణగుట్ట నర్కిపూల్‌బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కన్నం సత్యనారాయణ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ కన్నం సత్యనారాయణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడంతో పాటు నగర అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల కల్పనలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు క్షేత్రస్థాయిలో మరింత చురుగ్గా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చార్మినార్ జోన్ ఇంజినీరింగ్ విభాగం ఎస్ఈ ఇందిరాబాయి, యాకుత్‌పురా, సంతోష్‌నగర్, మలక్‌పేట్ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు సుభాష్‌రావు, భాస్కర్‌రెడ్డి, ఇంకేశఫ్ అలీ, టౌన్ ప్లానింగ్ సీపీ సంతోష్‌కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వివేకానంద్, ఏఎంహెచ్ఓ డాక్టర్ శైలీ, యూబీడీ మేనేజర్ రమేష్‌తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వహించాలి

**బదిలీ అయిన ఎస్ఐలకు నాగోల్ సీఐ ఘన వీడ్కోలు**

జ్యోతి ప్రభంజనం, నాగోల్ ప్రతినిధి:, సెప్టెంబర్ 17:పోలీసు అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని నాగోల్ పోలీస్ స్టేషన్ సీఐ సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.నాగోల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐలుగా విధులు నిర్వహించి చైతన్యపురి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయిన పి. శివనాగ ప్రసాద్, బి. రమేష్‌లకు గురువారం నాగోల్ పోలీస్ స్టేషన్‌లో పోలీసు సిబ్బంది, స్థానిక నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నాగోల్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండేళ్ల నాలుగు నెలల పాటు విధులు నిర్వహించిన శివనాగ ప్రసాద్, రమేష్‌లు నిబద్ధతతో పనిచేశారని అభినందించారు. పలు కేసుల దర్యాప్తులో చొరవ చూపడంతో పాటు ప్రజలకు భద్రత కల్పించడంలో సమర్థవంతంగా సేవలందించారని పేర్కొన్నారు. పోలీసు విధుల్లో ప్రజల విశ్వాసాన్ని పొందడం ఎంతో ముఖ్యమని, కొత్త బాధ్యతల్లోనూ సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.బదిలీ అయిన ఎస్ఐలు పి. శివనాగ ప్రసాద్, బి. రమేష్ మాట్లాడుతూ.. నాగోల్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన సమయంలో తమకు సహకరించిన పోలీసు సిబ్బంది, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సహకారం, సిబ్బంది సమన్వయంతోనే తమ విధులను సమర్థవంతంగా నిర్వహించగలిగామని చెప్పారు. నాగోల్‌లో పనిచేసిన కాలం తమకు మంచి అనుభవాన్ని అందించిందని తెలిపారు.అనంతరం పోలీసు సిబ్బంది, స్థానిక నాయకులు బదిలీ అయిన ఎస్ఐలను శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. వారి సేవలను గుర్తుచేసుకుంటూ కొత్త బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చెరుకు చిరంజీవి గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి, బీఆర్ఎస్ నాయకులు అనంతుల జంగా రెడ్డి, సతీష్ యాదవ్, బీజేపీ నాయకులు చింతల సురేంద్ర యాదవ్, నవచైతన్య యువజన సంఘం అధ్యక్షుడు చెరుకు ప్రవీణ్ కుమార్, చెందగోని గోవర్ధన్ గౌడ్, సిద్దాల ఐలయ్య, దప్పు వినోద్, కేతిరెడ్డి పద్మారెడ్డి, శామల యాదగిరి, విజయ్ సింహారెడ్డితో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# మహాగణపతి పూజలో మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

**దేవరకద్ర అంబేద్కర్‌నగర్‌లో ఘనంగా వినాయక పూజా కార్యక్రమం**

దేవరకద్ర, జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 17:దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో నిర్వహించిన మహాగణపతి పూజా కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ కొండ దమయంతి గోవర్ధన్‌రెడ్డి, వైస్ చైర్మన్ యుగేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు ఘనంగా సన్మానం చేశారు.మహాగణపతి పూజలో పాల్గొన్న చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు బాలరాజు, రామాంజనేయులు తదితర నాయకులకు నిర్వాహకులు శాలువాలతో సత్కరించి సన్మానించారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాహకులు, భక్తులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధల మధ్య మహాగణపతి పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది.



printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501,** PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**